# ఎక్కడికక్కడ భూములను ఆక్రమించుకోండి

## ఉద్యమకారులకు కవిత పిలుపు



**జీ న్యూస్ కరీంనగర్**

ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని, అందుకే ఎక్కడికక్కడే భూములను ఆక్రమించుకోవాలని ఉద్యమకారులకు కవిత పిలుపునిచ్చారు. కరీంనగర్ లో తెలంగాణ ఉద్యమకారులతో కలిసి కవిత భూ పోరాటాన్ని బుధవారం ప్రారంభించారు. మనకోండూర్ నుండి వరంగల్ రోడ్డులో మనకోండూర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన తమిళ కాలనీ వద్ద కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ఉద్యమకారులకు ఒక్కోకరికి 250 గజాల చొప్పున ఇంటి స్థలం పంచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ధర్నా నిర్వహించి, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం కొట్లాడితేనే తెలంగాణ వచ్చిందని, ఉద్యమకారులకు ప్రభుత్వం ఇస్తామన్న 250 గజాల స్థలం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశరాఉ. మళ్లీ కమిటీలు అంటూ కాలయాపన చేస్తే ఊరుకునేది లేదన్నారు. కరీంనగర్ గడ్డ మీద ఏ పోరాటం చేసిన అది సక్సెస్ అవుతుందని, ఇవ్వాళ మనం ఉద్యమకారుల కోసం చేస్తున్న భూపోరాటం కూడా సక్సెస్ అవుతుందన్నారు. ఒక్క కరీంనగర్ లో మాత్రమే కాదు అన్ని జిల్లాల్లో ప్రభుత్వం ఉద్యమకారులకు ఇస్తామన్న 250 గజాల భూమి ఇచ్చే వరకు పోరాటం చేస్తానన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో విలువైన భూములు ఉన్నాయని, అక్కడ కూడా వదలమని, కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాటం చేస్తానన్నారు. అప్లికేషన్లు పెట్టుకోమన్నారు అంతే. వారిపై కేసులు లేవు అంటున్నారని, ఉద్యకారులందరిపై కేసులు ఉంటాయా? తెలంగాణ ఉద్యమంలో పనిచేసి ఎంతో మంది ఆగమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఊరిలోకి, ఏ జిల్లాకు వెళ్లినా సరే అక్కడి ప్రజలు ఉద్యమకారులెవరో చెబుతారని, వాళ్లు చెప్పిన వారికే ప్రభుత్వం ఇస్తామన్న హామీలు నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని, శాంతియుతంగా పోరాటం చేస్తామని, ప్రభుత్వ పెద్దలు దిగి వచ్చే వరకు పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందన్నారు.

**ఉద్యమ పార్టీలో ఉద్యమ ద్రోహులు**

12 ఏళ్లలో ఎంతో మంది ఉద్యకారులు చనిపోయారని, హాస్పిటల్ లో చేరితే వారికి సాయం కూడా చేయలేదని, నిజంగా ఉద్యకారుల కుటుంబాలు ఎంతో దారుణమైన పరిస్థితులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యతిరేకులు, ఉద్యమ ద్రోహులు ఉద్యమపార్టీ లోకి వచ్చి మనపైనే పెత్తనం చెలాయిస్తూ కేసులు పెట్టారని, సెక్రటేరియేట్ కు వెళ్తే మనల్నే ఇక్కడ ఏం పని అంటూ అవమానించి, ఉద్యమకారులను ఉరికిచ్చి కొడుతామని కూడా బెదిరించారన్నారు. తెలంగాణ వచ్చాక కూడా మళ్లీ ఉద్యమం చేయాల్సిన పరిస్థితి వచ్చిందిని బతుకమ్మ, బోనం ఎత్తాం, వంట వార్పు అంటూ ఉద్యమాలు చేశాం. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా మనకు నష్టం జరిగితే ఓపిక పట్టామన్నారు. అమరవీరుల కుటుంబాలకు ఎంతో చేస్తామని మనం చెప్పామని, 12 వందల మంది అమరులైతే మనం 540 మందికి మాత్రమే మేలు చేశామన్నారు. ఎంతో మంది అమరవీరుల కుటుంబాల వారు వచ్చి వారి బాధలు నాకు చెప్పారని, కనీసం జూన్ 2, ఆగస్ట్ 15, జనవరి 26 న ఇలా ఏ రోజు కూడా వారిని గౌరవించలేదన్నారు. ఇప్పుడు ఉద్యకారులంతా ఫోరంగా ఏర్పడి ఒక దగ్గరకు వచ్చారని. ఇక మన ఐక్యతను ప్రదర్శిద్దామన్నారు. తెచ్చుకున్న తెలంగాణ లో ఆత్మగౌరవంతో పాటు మా వాటా ఇవ్వమని మాత్రమే మనం కోరుతున్నామన్నారు. కార్యక్రమం పాల్గొన్న వారిలో జాగృతి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు లకవత్ రూప్ సింగ్, జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరి ప్రసాద్, నాయకులు కనకం కుమారస్వామి, మ్యాకల తిరుపతి, అక్కం శివరాణి, యండి సల్మ, జంగ అపర్ణ తదితరులు పాల్గొన్నారు





## నిజామాబాద్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఇలా త్రిపాఠి

**జీన్యూస్ నిజామాబాద్**

నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా ఇలా త్రిపాఠి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మధ్యాహ్నం 2.40 గంటలకు కలెక్టరేట్‌కు ఆమె చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను అదనపు కలెక్టర్లు అంకిత్ , కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా సాదరంగా స్వాగతం పలికారు. ఐఏఎస్ ఇలా త్రిపాఠి నేరుగా తన ఛాంబర్ కు చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్‌ను పలు శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి పరిచయం చేసుకున్నారు. కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్‌కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఇక్కడ కలెక్టర్‌గా పని చేసిన వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం బదిలీ అయిన విషయం తెలిసిందే.

# పరకాల పట్టణంలో కానరాని అభివృద్ధి



- అధికార, ప్రతిపక్ష నాయకుల వైఫల్యం
- రేవూరి ప్రకాష్ రెడ్డి

**జీన్యూస్, పరకాల:**

అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల వైఫల్యం కారణంగా పరకాల పట్టణం అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిపోయిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, పరకాల ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్ రావు ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ ముఖ్య నాయకుల సమావేశం బుధవారం పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంలో పరకాలకు జిల్లా విభజనలో తీరని అన్యాయం జరిగిందన్నారు. పరకాల ప్రాంతం అభివృద్ధి లేక మెయిన్ రోడ్ లో ఉన్న షాపులు ఖాళీగా ఉన్నాయని, టూలెట్ బోర్డులతో దర్శనం ఇస్తున్నాయన్నారు. 100 పడకల ఆసుపత్రి పనులు ఇంకా నత్త నడకనే కొనసాగుతున్నాయన్నారు. పాత పోస్టుమార్టం రోడ్ ను డెవలప్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అని కట్టిన బంగ్లా నిరిగిపయోగంగా ఉండడం వలన అసాంఘిక కార్యకలాపాలకు మారిందన్నారు. పరకాల దామెర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ఆర్టీసీ కొత్త బస్ డిపో నిర్మాణం అప్ గ్రేడియేషన్ అధునీకరణలో 108.20 కోట్ల అనుమతులు వచ్చాయని, అందులో పరకాల పేరు లేకపోవటం బాధ కలిగించిందన్నారు. రాబోయే మున్సిపల్ ఎలక్షన్స్ లో పరకాల గడ్డమీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని, దీనికోసం నాయకులు, కార్యకర్తలలో కలసి కార్యచరణ చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిరింగి సంతోష్ కుమార్, రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చాల నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

- యువత లక్ష్యం దిశగా సాగాలి, వ్యసనాలకు బానిస కావద్దు
- ఆరోగ్యం కోల్పోతే అన్నీ కోల్పోయినట్లే
- సోషల్ మీడియా వాడకంపై అప్రమత్తంగా ఉండాలి
- కరీంనగర్ సీపీ గౌష్ ఆలం
- ఎస్.ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**జీ న్యూస్, తిమ్మాపూర్:**

మత్తు పదార్థాల వ్యసనంతో బంగారు భవిష్యత్తు ఉన్న యువత తమ జీవితాలను అంధకారం చేసుకుంటున్నారని కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలం ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం అలుగునూరులోని ఎస్.ఆర్ విద్యాసంస్థల ఆవరణలో ఎస్.ఆర్ విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "మత్తు పదార్థాలు – యువతపై దుష్ప్రభావాలు" అనే అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీపీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.

**చెడు సావాసాలకు దూరంగా ఉండాలి**

16 నుండి 20 ఏళ్ల వయసు విద్యార్థి దశలో అత్యంత కీలకమని, ఈ సమయంలోనే చాలామంది చెడు సావాసాల వల్ల పెడదారి పడుతున్నారని సీపీ పేర్కొన్నారు. తొలుత సరదాగా మొదలై, ఆపై వ్యసనంగా మారే క్రమంలో స్నేహితుల పాత్ర ఎక్కువగా ఉంటుందని, అలాంటి వారిని గుర్తించి వెంటనే దూరం పెట్టాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే తల్లిదండ్రులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.

**ఒత్తిడికి లోనైతే ఆటలు, సంగీతం వైపు మళ్లండి:**

చదువుల ఒత్తిడి సహజమని, దాని నుండి ఉపశమనం పొందేందుకు మత్తు పదార్థాలను ఆశ్రయించవద్దని ఆయన కోరారు. ఒత్తిడి అనిపిస్తే క్రీడలు, సంగీతం వంటి సృజనాత్మక రంగాల వైపు దృష్టి సారించాలని, శారీరక దృఢత్వం కోసం ఆటలు ఆడాలని సూచించారు.

# విద్యార్థులకు మార్గదర్శకులు ఉపాధ్యాయులే



**జీ న్యూస్, నడికుడ**

విద్యార్థులకు మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని, వారు నేర్పిన పాఠాలే వారి భవితకు బంగారు బాటలవుతాయని పిఆర్టియు హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షుడు మందల తిరుపతిరెడ్డి అన్నారు. నడికూడ మండలం కౌకొండ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఓడపల్లి విజయకుమార్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞాన ప్రసూనాంబ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పిఆర్టియు హన్మకొండ జిల్లా శాఖ అధ్యక్షులు మండల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరిలు హాజరయ్యారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పాధ్యాయ వృత్తి పవిత్రమైందని, ప్రతీ విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయంగా మిగిలి పోతుందన్నారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని, ఉద్యోగ ని ర్వహణలో ఆయన చేసిన సేవలు పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తాయన్నారు. అన్ని ప్రభుత్వ ఉద్యో గుల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టతరంతో కూడుకున్నదని, విద్యార్థుల భవిష్యత్ దిశా నిర్దేశం చేయడంలో కీలకంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విజయకుమార్ చేసిన సేవలను ఆయన కొనియాడారు. అనంతరం విజయకుమార్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి హన్మంత రావు, నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్, కమలాపూర్ మండల శాఖ అధ్యక్షుడు పటేల్ శ్రీనివాస్ రెడ్డి, మండల శాఖ మహిళా ఉపాధ్యక్షురాలు వింజమూరి మనోరమ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగుంటపల్లి జీపీ పాలకవర్గానికి సన్మానం



**జీ న్యూస్, కరీంనగర్ రూరల్**

కరీంనగర్ మండలం నల్లగుంటపల్లి గ్రామ సర్పంచిగా ఎన్నికయిన సర్పంచ్ వడ్లూరి అంజయ్య, ఉప సర్పంచ్ తమ్మనవేని రవిందర్ యాదవ్, గ్రామ వార్డు సభ్యులకు తెలంగాణ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కార్యాలయంలో సన్మానించారు. తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్, జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజేయ్ లు వారిన ఘనంగా సన్మానించారు. వార్డ్ మెంబర్లు వడ్లూరి వనజ- సతీష్, వడ్లూరి వనిత ప్రశాంత్, విజ్జగిరి రాజు, అట్లా నరసయ్య యాదవ్, కాశి పాక శ్వేతా రాజేందర్, మమత ఎల్లయ్య యాదవ్, అమ్మిగల్ల శ్రీనివాస్ తదితరులను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తోటి కార్మికులు సర్పంచి, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ గా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. సమాజంలో గ్రామస్థాయి నుండి ఎదగాలని. కార్మికులను గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మంచి పరిపాలన అందించాలని ప్రజలు మెచ్చుకునే పరిపాలన తీసుకురావాలని గ్రామ శాఖలో మీ వంతు సేవలు అందించాలని వారిని కోరారు. జిల్లా అధ్యక్షులు కాశి పాక అజయ్ మాట్లాడుతూ పూర్తిగా గ్రామంలో సేవ చేసినప్పుడే సంతృప్తి చెందుతుందని గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించాలన్నారు. గ్రామంలో మంచి యువతను ఎంచుకున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారు కోరి శ్రీనివాస్, మహిళా రాష్ట్ర కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా, జిల్లా నాయకులు లలిత, ముత్యం అశోక్ రెడ్డి. కరీంనగర్ జిల్లా కార్మిక నాయకుడు గందే కొమురయ్య ముదిరాజ్, తడిగొప్పుల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేదిక్ మ్యాథ్స్ పోటీలకు శిశుమందిర్ విద్యార్థిని ఎంపిక



**జీ న్యూస్ భీమ్‌గల్**

పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని యెన్ను శ్రీకరి రాష్ట్రస్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఆర్మూర్‌లో 'విశ్వం ఎడ్యుటెక్' ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో శ్రీకరి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు వారు తెలిపారు. భీమ్‌గల్ మండలంకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు యొన్ను శ్రీధర్ కుమార్తె శ్రీకరి వేగంగా గణిత సమస్యలను సాధించి న్యాయ నిర్ణేతల ప్రశంసలు పొందిందన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటి పాఠశాలకు, భీమ్‌గల్ ప్రాంతానికి పేరు తీసుకు రావాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన శ్రీకరిని పాఠశాల ప్రధానాచార్యులు రాస రవికుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. నర్సారెడ్డి, అకడమిక్ ఇన్‌ఛార్జి పి.సాయిచరణ్ లు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని ఈ స్థాయికి చేరడంలో కృషి చేసిన వేదిక్ మ్యాథ్స్ ఉపాధ్యాయులు సీహెచ్ కార్తీక్, ఎన్ రాకేష్, ఆర్ రవికుమార్, డి స్రవంతిలను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్ తో రైతులకు మేలు

**జీన్యూస్, పెద్దపల్లి :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారిందని హైదరాబాద్ నుంచి వచ్చిన డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి జేడీఏ వై. సుచరిత అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి ప్రాథమిక సహకార సంఘాన్ని ఆమె సందర్శించి, యూరియా బుకింగ్ యాప్ పైలట్ ప్రాజెక్టు అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.

